క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

చొప్పదండి: నియోజకవర్గంలోని 18 మందికి మంజూరైన రూ.3.63 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బుధవారం తన నివాసంలో అందజేశారు. ఆపద సమయంలో సీఎంఆర్ఎఫ్ ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

నియామకం

గంగాధర: మండలంలోని ఉప్పర మల్యాలకు చెందిన మ్యాక వినోద్‌ను నియోజకవర్గ బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా నియమించారు. ఈ మేరకు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఈవీఎంలపై అవగాహన

మానకొండూర్ రూరల్: మండలంలోని లక్ష్మీపూర్, రంగపేట గ్రామాల్లో బుధవారం ఎన్నికల సిబ్బంది ఈవీఎంలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బీఎల్‌వో విజయ, మంజుల, యూనిక్‌పాషా, గ్రామస్తులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

జమ్మికుంట: మండలంలోని గండ్రపల్లిలోని సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరేందుకు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మంజుల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీలో చేరేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ అభ్యర్థులకు అవకాశం ఉందని, పది పాసైన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 14లోపు కళాశాలలో సంప్రదించాలన్నారు.

ఉపాధిహామీ సామాజిక తనిఖీ

శంకరపట్నం: మండలంలోని ఐదు గ్రామాల ఉపాధిహామీ పనులకు సంబంధించి రీ సోషల్ ఆడిట్ బుధవారం నిర్వహించారు. ఇటీవల మండలంలోని 24 గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందం తనిఖీ నిర్వహించి మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. మొలంగూర్, ముత్తారం, ఏరడపల్లి, మెట్‌పల్లి, కరీంపేట గ్రామాల్లో ఉపాధిహామీ సామాజిక తనిఖీపై మరోబృందం తనిఖీ చేస్తున్నట్లు సమాచారం. ఈ ఐదు గ్రామాలకు సంబంధించి రికార్డులు పరిశీలించి సామాజిక బృందం తనిఖీ చేస్తుండడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

బాధిత కుటుంబానికి పరామర్శ

రామడుగు: మండలంలోని వన్నారం గ్రామానికి చెందిన మేడి మల్లేశం అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని బుధవారం టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ మేడిపల్లి సత్యం పరామర్శించారు. మృతుడి కుటుంబానికి రూ.5 వేలను ఆర్థికసాయంగా అందజేశారు. ఎంపీటీసీ సభ్యుడు జవ్వాజి హరీశ్, మహేశ్, శ్రీనివాస్, అంజయ్య ఉన్నారు.

ప్రధానోపాధ్యాయులకు అవగాహన

మానకొండూర్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆన్‌లైన్ విధానంపై శిక్షకుడు రావుల అంజయ్య బుధవారం అవగాహన కల్పించారు. బయోమెట్రిక్ విధానం, ఆన్‌లైన్‌లో డబ్బులు విత్ డ్రా చేయడంతోపాటు 14 అంశాలపై అవగాహన కల్పించారు.

విద్యార్థుల క్షేత్రస్థాయి సందర్శన

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని కందుగుల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బుధవారం గ్రామ శివారులోని పెద్ద చెరువు క్షేత్రస్థాయి సందర్శనకు వెళ్లారు. ఉపాధ్యాయుడు తిరుపతి విద్యార్థులకు చెరువులు వాటి ప్రాముఖ్యతపై వివరించారు. పాఠశాల హెచ్ఎం మహేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ రాజయ్య, ఉపాధ్యాయులు మమత, సమ్మయ్య, నాగిరెడ్డి, నందన, తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం

మానకొండూర్ రూరల్ : మండలంలోని శ్రీనివాస్ నగర్, వెల్ది గ్రామాల్లో పశువులకు ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ లక్ష్మి శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యురాలు సుశ్మిత, సిబ్బంది బలరాం, శ్రీనివాస్ రెడ్డి, సమత, మమత, అనిత, రాజయ్య, లచ్చయ్య, వెంకటయ్య , తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

హుజూరాబాద్‌రూరల్: పట్టణానికి చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ బుధవారం మండలంలోని సింగపూర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 38 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు కే.రమాదేవి, ఉపాధ్యాయులు కే.భాగ్యరేఖ, రిటైర్డ్ హెడ్ మాస్టర్ గుంటి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

పూర్తికాని కాలువ నిర్మాణ పనులు

- అసంపూర్తిగా నారాయణపూర్ రిజర్వాయర్ కుడి కాలువ నిర్మాణం
- నిధులు మంజూరైనా పనుల్లో జాప్యం
- కాలువ నిర్మాణం పూర్తయితే రైతులకు ప్రయోజనం


అసంపూర్తిగా రైల్వే అండర్ బ్రిడ్జి

గంగాధర: నిధులు మంజూరైనా నారాయణపూర్ రిజర్వాయర్ కుడికాలువ నిర్మాణ పనులకు మోక్షం లభించడం లేదు. మండలంలోని నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి వేములవాడ వరకు గ్రావిటీ కాలువను నిర్మించడంతో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని స్తంభంపల్లి, వేములవాడ చెరువులను, ఉప కాలువల ద్వారా చెరువులు, కుంటలు నింపి పంటల సాగుకు నీరందించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా పనులు మాత్రం ముందుకుసాగడం లేదు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి గంగాధర, నారాయణపూర్ జలాశయాలు నింపి ఇక్కడినుంచి రెండు (కుడి, ఎడమ) ప్రధాన కాలువలు, వాటికింద ఉపకాలువలు నిర్మించి చెరువులు, కుంటలు నింపి సాగుకు నీరందిస్తారు. రెండు ప్రధాన కాలువలు, వాటికింద ఉప కాలువల నిర్మాణాలకు ప్రభుత్వం రూ.79.48 కోట్లు మంజూరు చేసింది. ఇందులో ఎడమ కాలువ పనులు దాదాపు పూర్తికాగా ఐదారేళ్ల నుంచి ఈ ప్రాంత రైతులు రిజర్వాయర్ నీటితో పంటలు సాగు చేసుకుంటున్నారు. కుడికాలువ పనులు మాత్రం పూర్తికాకపోవడంతో రైతులకు ప్రయోజనం చేకూరడం లేదు.

18 కిలోమీటర్ల మేర..

నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి వేములవాడ చెరువు వరకు 18 కిలోమీటర్ల ప్రధాన కాలువ నిర్మించి స్థంభంపల్లి, వేములవాడ చెరువులకు 3.20 క్యూబిక్ మీటర్ల నీటిని తరలించనున్నారు. ప్రధాన కాలువ నుంచి 12 ఉపకాలువలు నిర్మిస్తారు. ఈ పనులు పూర్తయితే వేములవాడ, బోయినపల్లి మండలాలతో పాటు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలాల్లో పలు గ్రామాలకు సాగు నీరందుతుంది. ప్రస్తుతం గంగాధర చౌరస్తా సమీపంలోని పిట్టలపల్లి వరకు ప్రధాన కాలువ నిర్మాణం పూర్తయింది. మరో రెండు కిలోమీటర్లు ప్రధాన కాలువ నిర్మాణం చేపడితే నారాయణపూర్ రిజర్వాయర్ వరకు చేరుతుంది. గంగాధర చౌరస్తా సమీపంలో భూసేకరణకు పలుమార్లు సర్వే నిర్వహించినా కొలిక్కి రాకపోవడంతో పనుల్లో జాప్యం జరిగింది. గంగాధర చౌరస్తా నుంచి బోయినపల్లి ప్రధాన రహదారిపై వంతెన నిర్మాణం పనులు ఇటీవల పూర్తిచేశారు. జగిత్యాల ప్రధాన రహదారితో పాటు, గంగాధర సమీపంలోని రైల్వేలైన్ సమీపంలో కాలువ నిర్మాణం పనులు చేపట్టాల్సి ఉంది. రైల్వే లైన్‌వద్ద చేపట్టిన అండర్ బ్రిడ్జి నిర్మాణం పనులు సైతం కొంతమేర చేసి వదిలేశారు.

అసంపూర్తిగా ఉప కాలువలు

నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి వేములవాడ వరకు నిర్మించనున్న ప్రధాన కాలువ పనులు కొంతమేర పూర్తయ్యాయి. ఏళ్లక్రితం తవ్విన కాలువ చాలాచోట్ల కూలిపోతుంది. అసంపూర్తి పనులు పూర్తయ్యే వరకు గతంలో తవ్విన కాలువ మరోసారి తవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. కుడి కాలువ నుంచి నిర్మించనున్న ఉపకాలువల నిర్మాణానికి మోక్షం కలగడం లేదు. ఉప కాలువల నిర్మాణాలకు వివిధ గ్రామాల్లో ఇప్పటివరకు భూసేకరణ పూర్తి కాకపోవడంతో ఉపకాలువల నిర్మాణాలు పెండింగ్‌లో ఉన్నాయి. కాలువల పనులు పూర్తయితే యాసంగిలో పంటల సాగుకు రైతులకు ప్రయోజనం చేకూరనుంది.

పలుసార్లు ఆందోళన..

కుడికాలువ పెండింగ్ పనులతో పాటు, ఉప కాలువ పనులు వెంటనే పూర్తిచేసి దిగువ ప్రాంత గ్రామాల రైతులకు సాగునీరు అందించాలని, చెరువులు కుంటలు నింపాలని ప్రతి పక్షాలు పలుమార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుల ఆధ్వర్యంలో గంగాధర చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. టీడీపీ నాయకులు నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి జిల్లా కేంద్రానికి పాదయాత్ర కార్యక్రమం చేపట్టగా పోలీసులు అడ్డుకున్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- ఏసీపీ జీవన్‌రెడ్డి


మాట్లాడుతున్న ఏసీపీ జీవన్‌రెడ్డి

జమ్మికుంట: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని హుజూరాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పా టు చేసిన సమావేశంలో మాట్లాడారు. పట్టణంలోని పలు వ్యాపార దుకాణాల యజమానుల వద్ద ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం, స్కానర్లు పరిశీలిస్తామని నమ్మించి వారి ఖాతాల నుంచి ఓటీపీ డబ్బులు డ్రా చేసుకుంటున్నారన్నారు. పట్టణంలో కొత్తూరి సమ్మిరెడ్డి, అనంతుల రమేశ్, శివశంకర్ నుంచి రూ.లక్షా 50 వేలు కాజేశారన్నారు. బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని, వారిపై నిఘా ఏర్పాటు చేశామన్నారు. కొత్త వ్యక్తులకు సెల్‌ఫోన్‌లు ఇవ్వవద్దని సూచించారు. సమావేశంలో సీఐ బొర్పటి రమేశ్, ఎస్సై యూనిస్ అహ్మద్ అలీ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు


వ్యాస రచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

జమ్మికుంట: జాతీయ చేనేత దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా హుజూరాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల్లోని 8,9,10వ తరగతి పాఠశాలల విద్యార్థులకు చేనేత ఉత్పత్తులు, డిజైన్లు, ఉపాధి కల్పన, చేనేత రంగం ప్రాముఖ్యత అనే అంశంపై బుధవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించినట్లు ఎంఈవో విడుపు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. వ్యాసరచనలో ప్రథమ, సీహెచ్ కావ్య (కేజీబీవీ ఇల్లందకుంట) ద్వితీయ కార్తీక్‌శర్మ (జెడ్పీహెచ్ఎస్ ఎలబాక, వీణవంక) తృతీయ బహుమతి మేరీ ఏంజెల్ జెడ్పీహెచ్ఎస్ చెల్పూర్ (హుజురాబాద్)విజేతలు నిలిచారు. చిత్రలేఖన పోటీల్లో ప్రథమ లక్ష్మి జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల (జమ్మికుంట) ద్వితీయ బహుమతి సుప్రజ (కేజీబీవీ ఇల్లందకుంట) తృతీయ బహుమతి రవితేజ (జెడ్పీహెచ్ఎస్ చెల్పూర్) పాఠశాలలకు చెందిన విద్యార్థులు విజేతలుగా నిలిచారన్నారు. గురువారం పట్టణంలోని ఎంపీఆర్ గార్డెన్‌లో టెక్స్టైల్ శాఖ ఆధ్వర్యంలో బహుమతులు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అకుల సదానందం, వెంకటేశ్వర్లు, కిషన్‌రెడ్డి, శ్రీమన్నారాయణ, ఆయా మండలాల గైడ్ ఉపాధ్యాయులు, సీఆర్పీలు సురేశ్, రవి విద్యార్థులు పాల్గొన్నారు.

'అర్హులైన వారికి దళితబంధు అందించాలి'


ఆందోళన చేస్తున్న బుడిగె జంగాల కాలనీ వాసులు

గన్నేరువరం: దళితబంధు అర్హులైన వారందరికీ వర్తింపజేయాలని మండలానికి చెందిన బుడిగె జంగాల కాలనీ వాసులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తమ కాలనీలో బుధవారం ఆందోళన చేపట్టారు. దళితులను ఆదుకునేందుకు ప్రభుత్వం దళితబంధు పథకం ప్రవేశపెడితే పలుకుబడి ఉన్న వ్యక్తులకే దక్కడం ఏమిటన్నారు. తన భర్త చనిపోయాడని, తనకు దళితబంధు వర్తింపజేయాలని రాజవ్వ అనే మహిళ ఆవేదన వ్యక్తంచేసింది. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తమకు న్యాయం చేయాలని, లేకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామన్నారు. కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి'కి దరఖాస్తులు చేసుకోవాలి


దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

చొప్పదండి: గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునే వారు మండల పరిషత్ కార్యాలయం లేదా, తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని ఎంపీడీవో స్వరూప తెలిపారు. సొంత స్థలం ఉండాలని, ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు ఉండాలని, కుల ధ్రువీకరణ, పత్రాలు, నివాస స్థలానికి సంబంధించి రిజిస్ట్రేషన్ ఉండాలన్నారు. వికలాంగులు అయితే సదరం సర్టిఫికెట్, బ్యాంకు పాసుబుక్ నకలు జతచేసి అందించాలన్నారు.

హుజూరాబాద్ : గృహలక్ష్మి పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో విజయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు 658 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు.

ఇల్లందకుంట: గృహలక్ష్మి పథకానికి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజల నుంచి దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా 500 దరఖాస్తులు వచ్చినట్లు పర్యవేక్షణ అధికారులు తెలిపారు. పథకం దరఖాస్తు కోసం తక్కువ కాలం సమయం కేటాయించడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

జమ్మికుంట: గృహలక్ష్మి పథకానికి మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని ఎంపీడీవో కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ కార్డు, ఆధార్‌కార్డు లేదా ఓటర్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, నివాస స్థలానికి సంబంధించి పత్రం, వికలాంగులు అయితే సదరం సర్టిఫికెట్, బ్యాంక్ ఖాతాబుక్ ఉండాలని ప్రకటనలో పేర్కొన్నారు.

పరామర్శ


సర్పంచును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రసమయి

మానకొండూర్: మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన సర్పంచ్ మాతంగి పుల్లయ్య అనారోగ్యంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఇక్కడ మానకొండూర్ జెడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, నాయకులు రావుల రమేశ్, తదితరులున్నారు.

'గృహలక్ష్మి'తో పేదలకు లబ్ధి

జమ్మికుంట: ప్రభుత్వం గృహలక్ష్మి పథకంతో పేదలకు లబ్ధి చేకూరుతుందని చేస్తు బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గంలో గృహలక్ష్మి పథకం ద్వారా మూడువేల ఇళ్లు మంజూరవుతాయని, అర్హులందరూ నేరుగా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులను సంప్రదించాలని, దళారీలు, మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

'ధర్నాను విజయవంతం చేయాలి'


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

తిమ్మాపూర్: పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 12న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని డీటీఈ ఉపాధ్యక్షురాలు యాంసాని ఉమారాణి తెలిపారు. ధర్నా పోస్టర్‌ను నుస్తులాపూర్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీఆర్సీ కమిటీ వేయాలని, మధ్యంతర భృతిని చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణరావు, మండల ఉపాధ్యాయులు రఘునందనాచారి, రాజయ్య శ్రీనివాస్, శ్రీధర్, రాజ్యలక్ష్మి, మధుసూదన, విజయలక్ష్మి, మైథిలి, శ్రీరమణి, సురేఖ, రత్నమణి, అన్నపూర్ణ పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

వీణవంక: మొక్కలు పెంచడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీవో శ్రీనివాస్, నెహ్రూ యువజన కేంద్రం కోఆర్డినేటర్ రాంబాబు అన్నారు. మండలంలోని చల్లూరు గ్రామంలో మేరీ మిట్టి మేరీ దేశ్ 75వ దశాబ్ది ఉత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఏపీవో స్వామి, సర్పంచ్ పొదిల్ల జ్యోతిరమేశ్, నెహ్రూ యువజన కేంద్రం సభ్యులు కర్రె నాని, శశి కిరణ్, రాము, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల తనిఖీ


మాట్లాడుతున్న జగన్ మోహన్‌రెడ్డి

చిగురుమామిడి: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాధికారి జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలతోపాటు వసతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా డీఐఓను కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఇల్లందుల సంపత్ కుమార్, అధ్యాపకులు జనార్దన్, గోవర్ధన్ రెడ్డి, రవి, మహేందర్, లైబ్రేరియన్ శ్రీనివాస్, కృష్ణమోహన్, మమత, అనిత, స్వరూపరాణి, కవిత, సీనియర్ అసిస్టెంట్ రవిచంద్రన్, జూనియర్ అసిస్టెంట్ అమర జ్యోతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ కిందపడి ఒకరికి గాయాలు

వీణవంక: మండలంలోని రెడ్డిపల్లి పంచాయతీ పరిధి కొత్తపల్లిలో ట్రాక్టర్ కిందపడి ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఉగ్గి రమేశ్ తన వ్యవసాయ భూమిలో కేజీవీల్స్ ట్రాక్టర్‌తో పొలం దున్ని ఇంటికి వస్తున్న క్రమంలో ట్రాక్టర్ కిందపడినట్లు తెలిపారు. చికిత్స నిమిత్తం 108లో జమ్మికుంటలోని ఆస్పత్రికి, అక్కడినుంచి హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు

పంటల పరిశీలన

రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లిలో బుధవారం ఏరువాక కరీంనగర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు వరి, పత్తి పంటలను పరిశీలించారు. సస్యరక్షణ రక్షణ చర్యలను రైతులకు సూచించారు. శాస్త్రవేత్తలు రజనీకాంత్, ఓం ప్రకాశ్, బలరాం, లక్ష్మీప్రసన్న, మధుసూదన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కురిక్యాలలో..

గంగాధర: మండలంలోని కురిక్యాలలో బుధవారం వ్యవసాయ శాస్త్రవేత్తలు వరి, పత్తి పంట పొలాలను పరిశీలించారు. శాస్త్రవేత్తలు రజనికాంత్, ఓం ప్రకాశ్, బలారాం, లక్ష్మీప్రసన్న, మధుసూదన్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్ల పరిశీలన

చొప్పదండి: ఓట్లకోసమే సీఎం కేసీఆర్ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని యువజన కాంగ్రెస్ నాయకుడు నాగి శేఖర్ అన్నారు. పట్టణ శివారులో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఆయన పరిశీలించారు. గృహలక్ష్మి, దళిత బంధు, బీసీబంధు, మైనార్టీ బంధు పేరుతో పేద ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. సునీల్, రాములు, సంజీవ్, శ్రీనివాస్ యాదవ్, ప్రేమ్‌కుమార్, అంజి, కొమురయ్య, కనకయ్య, శ్రీనివాస్, రాయుడు, తిరుపతి, దేవకిషన్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

శంకరపట్నం : మండలంలోని అంబాల్‌పూర్‌లో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. కేశవపట్నం ఆయూష్ వైద్యురాలు సంధ్యారాణి 148 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ ఉపాధ్యక్షుడు తెలుకుంట్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యుడు సాయిని రవి మాట్లాడుతూ.. యువత కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. సజ్జద్, గూడెపు సారంగపాణి, వినోద్, న యీం, అజయ్, శంకర్, అరవింద్, విన్ను, ఇమ్రా న్, శ్యామ్, పర్వేజ్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషిచేయాలి

చొప్పదండి: విద్యార్థులు లక్ష్య సాధనకు కృషిచేయాలని ఎంపీపీ చిలుక రవీందర్ అన్నారు. మండలంలోని రుక్మాపూర్ శివారులోని మోడల్ స్కూల్‌లో బుధవారం ఇంటర్ సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులకు స్వాగత వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోల రమేశ్, వైస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్, ముక్తి ప్రసాద్, కిరణ్‌కుమార్, రాధ, కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

నాయబ్ తహసీల్దార్‌కు ఫిర్యాదు


నాయబ్ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

చిగురుమామిడి: మండలంలోని గాగిరెడ్డిపల్లికి చెందిన జెల్ల రాజయ్య అనే వ్యక్తిపై గ్రామస్తులు నాయబ్ తహసీల్దార్ రవికుమార్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం వీఆర్‌ఏలను రెగ్యులరైజ్ చేస్తున్న క్రమంలో తమకు వాటా కావాలని అడిగినట్లు చెప్పారు. ఒకవేళ తనకు వీఆర్ఏ పోస్టు పర్మినెంట్ అయితే తనకున్న వ్యవసాయ భూమిలో 36 గుంటలు ఇస్తానని బాండ్ పేపర్‌పై రాసి ఇచ్చారని తెలిపారు. తీరా ఇప్పుడు ప్రభుత్వమే పర్మినెంట్ చేస్తుందని, ఎందుకు నా వ్యవసాయ భూమి ఇవ్వాలని అంటున్నట్లు వారు చెప్పారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

మానకొండూర్ పీహెచ్‌సీకి మహర్దశ

- 50 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు
- హర్షం వ్యక్తంచేస్తున్న మండల ప్రజలు
- నేడు బీఆర్ఎస్ సంబురాలు



మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

మానకొండూర్: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 50 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీచేయడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలకేంద్రంలో మాజీ మంత్రి దామోదర్ రెడ్డి హయాంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరైంది. మండలంలోని పలు గ్రామాల ప్రజలు నిత్యం ఇక్కడ వైద్య సేవలు పొందుతుండగా, ఆస్పత్రికి రోగుల సంఖ్యపెరిగింది. సాధారణ వైద్యు సేవలతో పాటు, ప్రసవాలు చేస్తున్నారు. ఆసుపత్రిలో పడకల సంఖ్య తక్కువగా ఉండి రోగులు ఆరుబయట, లేదా ఆస్పత్రిలోని బెంచీలపై కూర్చొని ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఈ ఆస్పత్రిని అప్‌గ్రేడ్ చేసేందుకు ఎలాంటి వసతులున్నాయి అనేదానిపై 14 అంశాలతో వివరాలను వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సేకరించారు. ఏళ్లుగా ఆస్పత్రిలో పడకల సంఖ్య పెంచాలనే డిమాండ్ ఉంది. ఎట్టకేలకు 50 పడకల ఆసుపత్రి మంజూరు కావడంతో మండల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. రోగులకు మెరుగైన వైద్యం అందే అవకాశం ఉందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

గీత కార్మికుడికి గాయాలు

మానకొండూర్: మండలంలోని శంషాబాద్ గ్రామానికి చెందిన బత్తిని మల్లేశ్ (46) అనే గీత కార్మికుడు తాటి చెట్టు పైనుంచి కింద పడి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన మల్లేశ్ రోజు మాదిరిగానే కల్లు గీసేందుకు తాటిచెట్టు ఎక్కగా మోకజారి కిందపడిపోయాడు. చికిత్స నిమిత్తం 108లో కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమావేశమైన పూర్వ విద్యార్థులు

రామడుగు: మండలంలోని గుండి జెడ్పీ పాఠశాలలో 1977 సంవత్సరంలో చదివిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం బుధవారం నిర్వహించారు. పాఠశాలలో చదివిన రోజులను నెమరువేసుకున్నారు. తమ బ్యాచ్‌లో ప్రభుత్వ ఉద్యోగాలు చేసి పదవి విరమణ పొందిన జగన్నాథరావు, సంపత్‌రావు, రాం చెంద్రారెడ్డి, దామోదర్‌రెడ్డి, లచ్చయ్య, సంపత్ కుమార్‌ను సన్మానించారు.